క్లుప్తంగా

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్


కేసీఆర్‌తో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు


పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో సంజీవ్‌రావు దగ్గరుండి పారిశుధ్య పనులు చేపట్టారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య పనులు చేస్తున్న తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మొద్దు


అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్ రెడ్డి

కైలాస్‌నగర్: విత్తన కొరతపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను సందర్శించారు. విత్తనాల కోసం వచ్చిన రైతులతో మాట్లాడి అవగాహన కల్పించారు. రైతులు కోరుకునే రాశీ 659 విత్తనాలతో పాటు అన్నిరకాల కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మండలాల వారీగా రైతులకు విత్తనాలను పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ చంద్రాల, సామ రూపేష్ రెడ్డి, అడెల్లు, వెంకటేష్, దినేష్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను కలిసిన నాయకులు


ఆత్రం సుగుణతో నాయకులు

బోథ్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను బోథ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎగ్జిట్ పోల్ గురించి చర్చించారు. కాంగ్రెస్ అభ్యర్థి సుగుణ విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు. సుగుణను కలిసిన వారిలో ఎంపీటీసీ మహేందర్, మెరుగు భోజన్న, నల్ల శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను నేరడిగొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిపై చర్చించారు. ఆమెను కలిసిన వారిలో నాయకులు చంద్రశేఖర్, సంజీవ్, రామ్‌లక్ష్మణ్ గౌడ్, నరేశ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

గోండు భాషను రాజ్యాంగంలో చేర్చాలి


మాట్లాడుతున్న ఆత్రం రాజేశ్వర్

కడెం: గోండు భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో మాట్లాడారు. గోండులకు ప్రత్యేక ప్రాంతీయ తెగ కోడ్ కేటాయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం భీంరావు, లక్ష్మణ్, గెడం శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు


ఇంద్రవెల్లి: జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు


తలమడుగు: తహసీల్దార్ కార్యాలయంలో..


బేల: ఎంపీడీవో కార్యాలయం వద్ద


కైలాస్‌నగర్: వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ జనార్దన్


ఆదిలాబాద్‌టౌన్: జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న డీఈవో ప్రణీత


బోథ్: జెండా ఆవిష్కరిస్తున్న సీఐ రమేశ్


నార్నూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రాజలింగు


నేరడిగొండ: నోట్ పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్


బజార్‌హత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జయశ్రీ


తాంసి: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మంజుల


ఇచ్చోడ: జెండాను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ తుకారాం


జైనథ్: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు.

ఆదిలాబాద్‌టౌన్: కోర్టులో జిల్లా జడ్జి ప్రభాకర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో ప్రణీత, రిమ్స్ ఆస్పత్రిలో రిమ్స్ డైరెక్టర్, వైద్యారోగ్య శాఖలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, వ్యవసాయ శాఖలో డీఏవో పుల్లయ్య, ఇంటర్మీడియెట్ బోర్డు కార్యాలయంలో డీఐఈవో రవీందర్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఇంద్రవెల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి, స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో సంజీవ్ రావ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తలమడుగు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఎంపీడీవో చంద్రశేఖర్, పశువైద్యాధికారి దుద్‌రామ్ రాథోడ్ పాల్గొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

బేల: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శాక్రే వనిత గంభీర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సవాయిసింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాధిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వంశీకృష్ణలు జాతీయ జెండా ఎగురవేశారు.

బోథ్: కోర్టులో జడ్జి హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమేశ్ జాతీయ జెండా ఎగురవేశారు.

నార్నూర్: నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కనక మోతుబాయి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాడి రాజలింగు, సీఐ కార్యాలయంలో సీఐ రహీం పాషా, మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌లు, గాదిగూడ మండలంలో ఎంపీపీ ఆడ చంద్రకళ రాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో రమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఇచ్చోడ: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తుకారాం జెండా ఆవిష్కరించారు.

నేరడిగొండ: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రాథోడ్ సజన్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని కోరారు. తహసీల్దార్, ఎంపీపీలు విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు.

బజార్‌హత్నూర్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అజాడే జయశ్రీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ మేకల వెంకన్న యాదవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

తాంసి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంజుల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివరాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రావ్య, కేజీబీవీలో ప్రత్యేకాధికారి సౌజన్య జాతీయ జెండా ఎగురవేసి, తెలంగాణ గీతాన్ని ఆలపించారు.

భీంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ రత్నప్రభ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రదీప్, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నిఖిల్ జెండా ఆవిష్కరించారు.

గుడిహత్నూర్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవితా రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కేంద్రే జ్ఞానోబా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ రాథోడ్ జీవన్, పీహెచ్‌సీలో డాక్టర్ శ్యామ్‌సుందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రేవతి, జాతీయ జెండా ఎగురవేశారు.

జైనథ్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. తెలంగాణ కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను కొనియాడారు.

కైలాస్‌నగర్: జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జోగు ప్రేమేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో డీఆర్‌డీవో సాయన్న, అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో ప్రశాంత్ బాజిరావు పాటిల్, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కిషన్, మత్స్యశాఖ కార్యాలయంలో సాంబశివరావు జాతీయ జెండా ఎగురవేశారు.

విత్తనాల కోసం బారులు


క్యూలైన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

బేల: మండల కేంద్రంలోని విత్తన కేంద్రాల వద్దకు ఆదివారం ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విత్తన విక్రయ కేంద్రాల డిస్ట్రిబ్యూటర్‌లు, డీలర్‌లు పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డుల ఆధారంగా ప్రతీ రైతుకు రెండు చొప్పున మొత్తం 2,273 విత్తనాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ సవాయిసింగ్, మండల వ్యవసాయాధికారి సంధ్యారాణి, ఎస్సై రాధిక పరిశీలించారు.


తాంసిలో..

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో ఆదివారం రైతులకు పత్తి విత్తనాల పంపిణీ చేశారు. తాంసి మండల కేంద్రంలో రెండు దుకాణాల్లో విక్రయించగా.. భీంపూర్ మండల కేంద్రంలో ఐదు షాపుల్లో రైతులకు అందజేశారు. ఏవో రవీందర్ విత్తనాల పంపిణీ ప్రక్రియను పరిశీలించి విత్తన షాప్‌లో ఏఈవోలను అందుబాటులో ఉంచి పంపిణీ చేశారు. తాంసి మండలంలో 528 విత్తన బ్యాగులను 128 మంది రైతులకు, భీంపూర్ మండలంలో 1760 విత్తన సంచులను 644 మంది రైతులకు అందజేసినట్లు ఏవో రవీందర్ తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి


నియామక పత్రం ఇస్తున్న రత్నజాడే ప్రజ్ఞాకుమార్

ఆదిలాబాద్‌రూరల్: బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ మహిళ పాటుపడాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ (ఎస్సీఆర్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు రత్నజాడే ప్రజ్ఞాకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భుక్తపూర్‌లో గల మహా ప్రజ్ఞా వీహార్‌లో షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంస్థ మహిళ విభాగం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముందుగా గౌతమ బుద్ధుని, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీఆర్‌పీఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ఉజ్వల ధులె, ప్రధాన కార్యదర్శిగా మాయవతి ససానే, ఉపాధ్యక్షురాలుగా నీలుబాయి వాటోరే, విమల్ కాంబ్లే, జాయింట్ సెక్రెటరీగా సంగీత దావనేలను ఎన్నుకున్నారు. లు కార్యక్రమంలో మహిళ విభాగం నాయకులు ముష్‌వర్తా లాండ్గే, పూజతాడే, గంగుబాయి, మంగళాతాడే, అర్చన, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ, బీఆర్ఎస్‌ల గొప్పలు విడ్డూరం'


జెండా ఎగుర వేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ఎదులాపురం: తెలంగాణ సాయుధ పోరాటం, స్వాతంత్ర్య పోరాటం గురించి బీఆర్ఎస్, బీజేపీలు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, రైతులు మాత్రమే పాల్గొనడం జరిగిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు చరిత్ర గురించి వల్లించడం హాస్యాస్పదమన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట గల అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు నళినీరెడ్డి, అరుణ్‌కుమార్, కుంటాల రాములు, కృష్ణస్వామి, షేక్ పాషా, పొచ్చిరాం, గణేశ్, అమీనాబేగం, కృష్ణవేణి, షబానా, దత్తు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న ఉద్యమకారులు


వేడుకలకు హాజరైన ఉద్యమకారులు

బోథ్: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ అవతరణ వేడుకలకు అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వ ఆహ్వానించింది. ఈ మేరకు జిల్లా నుంచి తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబసభ్యులు తరలివెళ్లారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో జిల్లా ఉద్యమకారుల కో ఆర్డినేటర్ రావుల శంకర్, ఉద్యమకారులు ఆటో భూమన్న, ప్రవీణ్ రెడ్డి, ప్రసాద్, సామాల ప్రశాంత్, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, కిరణ్, కొండ గోవర్ధన్, లింగన్న, బాల శంకర్, కృష్ణ, రమేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఆదివారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నేరడిగొండ మండలం నుంచి కొండ గోవర్ధన్, ఆడెపు నరేశ్, కదారి లింగన్నలు పాల్గొన్నారు. కలెక్టర్ తెలంగాణ విద్యావంతుల వేదికలో తెలంగాణ ఉద్యమానికి కృషి చేసిన ఉద్యమకారులు పాల్గొనేలా వారి పేర్లతో అనుమతి పత్రాలను జారీ చేయడంతో పాటు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు.

పరామర్శ

తాంసి: గత వారం రోజుల క్రితం భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన తొన్పు నిఖిల్ మత్తడివాగు ప్రాజెక్టులో ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా బాధిత కుటుంబాన్ని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ఆదివారం పరామర్శించాడు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు సదానంద్, చంద్రకాంత్, నారాయణ ఉన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ స్వప్నం సాకారం


హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన పోరాటాలను గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అమరవీరుల ఆంక్షలను ప్రతిబింబించేలా స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన సాగిందని పేర్కొన్నారు.

రహదారి పనులు వేగవంతం చేయాలి


సూచనలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్: భోరజ్– బేల జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని తరోడ గ్రామం వద్ద జాతీయ రహదారిపై కుంగిన పాత వంతెనను అధికారులతో కలిసి పరిశీలించారు. వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు పనులు పూర్తి అయ్యే వరకు తరోడ వాగు మీదుగా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రూ. 3 కోట్లతో డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

భవిష్యత్‌లో ఉన్నతస్థానంలో నిలవాలి


ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నాయకులు

తలమడుగు: విద్యార్థులు బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ మోడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు క్రాంతి, ముల్కల రాజేశ్వర్, మెట్టె కిరణ్, మేకల మల్లన్న, హర్ష దేవిదాస్, కాడే స్వామి, రమేశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగన్న, విజయ్ బాబు, ప్రకాష్ పాల్గొన్నారు.

5న జాబ్‌మేళా

ఇచ్చోడ: మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఈ నెల 5న నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నిఖిని వర్మ తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాక్ సెక్యూరిటీ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మేళా కొనసాగుతుందన్నారు. వివరాలకు 90598 48790 సంప్రదించాలని కోరారు.

లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు


భోయవాడ కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని భోయవాడ కాలనీలో లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో కరెంట్ సరఫరాలో అంతరాయం కలగడంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. గత 20 రోజులుగా సమస్యల ఉన్నా.. అధికారులకు విన్నవించాన.. పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.